క్లుప్తంగా

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం



చెన్నూరులో గ్రామ సచివాలయ తాళాలను అందజేస్తున్న గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి

శిరివెళ్ల: అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రెండు కళ్లులాంటివని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం చెన్నూరులో రూ.90 లక్షలతో వేసిన తారు రోడ్డు, రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఎంపీపీ నాయక్ వసీం, జిల్లా, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బీ.అబ్దుల్ సలాం, ఇందూరి ప్రతాపరెడ్డి, సర్పంచులు చిట్టిబాబు, జింకల నాగన్న, శివారెడ్డి, పెద్దిర మణయ్య, మాజీ సర్పంచు మేర్వ నాగభూషణం రెడ్డి, ఎంపీటీసీ సులోచన, వంకధార సుబ్బసత్యనారాయణ శ్రేష్ఠి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

నంద్యాల(న్యూటౌన్): ప్రభుత్వ భూముల్లో రీసర్వే పేరుతో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్‌కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, బాబాఫక్రుద్దీన్, రైతు సంఘం కార్యదర్శి సోమన్న మాట్లాడుతూ గడివేముల మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో నిరుపేద రైతుల భూముల్లో ప్రభుత్వం రీసర్వే చేస్తున్న భూముల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.

విష్ణునామస్మరణం.. సర్వపాప హరణం

నంద్యాల(వ్యవసాయం): విష్ణునామ స్మరణ సర్వపాపలను హరిస్తుందని టీటీడీ బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత డాక్టర్ దీవీ హయగ్రీవాచారి పేర్కొన్నారు. గురువారం ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక సంజీవనగర్ రామాలయంలో టీటీడీ దివ్యప్రబంధ ప్రాజెక్టు, నంది రైతు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదవ రోజు తిరుప్పావై ప్రవచనాలను భక్తులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ గోదాదేవి గోపికలందరినీ ఒక చోట చేర్చి కర్మఫలాల గురించి వివరించే సన్నివేశాన్ని భక్తులకు వివరించారు.

'ఆడుదాం ఆంధ్రా'కు మైదానాలు సిద్ధం



రుద్రవరంలో మైదానాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం

రుద్రవరం: ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ ఉద్యోగులతో సమావేశాలు,సూచనలు ఇస్తూనే మరో వైపు ఆటలు ఆడించేందుకు మైదానాలను సిద్ధం చేయిస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి,హెచ్‌ఎం సుబ్బరాయుడు,సచివాలయ సిబ్బంది నాయక్,చెన్నయ్య తదితరులు జేసీబీతో మైదానాన్ని చదును చేయించారు. మండలంలోని మైదానాలు చదును చేయిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

శివస్వాముల దీక్ష విరమణ

దొర్నిపాడు: మండల కేంద్రానికి చెందిన శివ స్వాములు గురువారం దీక్ష విరమంచేందకు ఇరుముడితో శ్రీశైలం బయలుదేరారు. ఈ సందర్భంగా స్థానిక కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద వారికి ఆర్మీ జవాన్ తల్లిదండ్రులు కేశవయ్య, లక్ష్మీదేవి దంపతులు వారికి భిక్షను ఏర్పాటు చేసి ఆశీర్వాదం పొందారు.

కౌశల్ క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గోస్పాడు: కౌశల్ క్విజ్ పోటీల్లో గోస్పాడు మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ ఖాజా హుసేన్ తెలిపారు. గురువారం విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి కౌశల్ క్విజ్ పోటీలు ఈ నెల 20న నంద్యాలలోని ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించగా 36 పాఠశాలలు పాల్గొనిన పోటీల్లో తమ విద్యార్థుల టీం జిల్లాలో ద్వితీయస్థానం సాధించి విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.8వ తరగతి నుంచి మౌనిక, 9వ తరగతి నుంచి శ్రావణి, 10వ తరగతి నుంచి గౌరి పాల్గొన్నారని చెప్పారు. వీరికి ప్రశంసా పత్రాలతో పాటు రూ.6వేలు నగదు బహుమతిని డీఈఓ సుధాకర్ రెడ్డి అందించారన్నారు.

చాగలమర్రి: కౌశల్ పోస్టర్ ప్రజెంటేషన్‌లో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి సి.ఫణిభార్గవ పాల్గొని ' పర్యావరణంలో జీవన విధానం' అనే అంశంపై చార్ట్‌పై చిత్రాలతో వివరించాడు. దీంతో రెండో స్థానంలో నిలిచాడని హెచ్‌ఎం కోటయ్య గురువారం తెలిపారు. విద్యార్థికి రూ.2 వేలు నగదు పురస్కారం, మెమొంటో, ప్రశంశా పత్రాన్ని అందజేశారు.



ఆళ్లగడ్డలో అర్బన్ హెల్త్ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



చాగలమర్రిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



కేక్ కట్ చేస్తున్న హబీబుల్లా



పరివర్తన లైఫ్ సెంటర్‌లో చిన్నారులకు అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ నాయకులు



వృద్ధులకు దోమతెరలు పంపిణీ చేస్తున్న కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి

ఘనంగా సంక్షేమ సారథి జన్మదిన వేడుకలు

- వాడవాడలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- ఆళ్లగడ్డలో రూ.80 కోట్లతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం
- వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఆళ్లగడ్డలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే బిజేంద్రా రెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ రామలింగారెడ్డి



నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

ఆళ్లగడ్డ: సంక్షేమ పథకాల సృష్టికర్త.. ఆంధ్రప్రదేశ్ రథసారధి.. వైఎస్సార్‌సీపీ దళపతి.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నియోజకవర్గంలోని వాడవాడల్లో అట్టహాసంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నేతలతోపాటు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నేతలు, ప్రజలు పాల్గొని కేకలు కట్‌చేసి పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, జలనవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి ఆళ్లగడ్డలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా చేరుకుని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోవెలకుంట్ల రోడ్డులో రూ.80కోట్లతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ శిలఫలకాన్ని ఆవిష్కరించి హెల్త్ సెంటర్‌ను జాతికి అంకితం చేశారు. అక్కడే రక్తదానం చేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, పుట్టాలమ్మ దేవస్థాన చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ ఎస్‌వీ జగన్మోహన్‌రెడ్డి, నాయబ్‌రసూల్, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, కాంట్రాక్టర్ నజీర్ ఉన్నారు.

దొర్నిపాడు:మండలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యర్యకర్తలు, ప్రజాప్రతినిధులు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల, యాదవకా కార్పొరేషన్‌రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, నాయకులు శివరామిరెడ్డి, శివారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, డీలర్ శివుడు, లక్ష్మీరెడ్డి, భూమా శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జయప్రసాద్, ఈఓపీఆర్డీ శ్రీనివాసులు, మండల సర్వేయర్ మలయ్య పాల్గొన్నారు.

శిరివెళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం, ఎంపీపీ నాయక్ వసీం, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నజీర్, సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్, రిటైర్డ్ ఏంఈఓ మహబూబ్‌బాషా, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రుద్రవరం:మండలంలోని గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కేకలు కట్ చేయడం, మిఠాయిలు పంచి పెట్టడం, రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆలమూరులో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఏపీ జలవనరుల శాఖ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి కలిసి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అలాగే హరినగరంలో సర్పంచు కమలమ్మ,నాయకుడు నాగముని గ్రామస్తులతో కలిసి విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



కొండాపురంలో సంబరాల్లో పాల్గొన్న ప్రజలు



శిరివెళ్లలో కేక్ కట్ చేస్తున్న కార్యకర్తలు



ఎంపీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

సంబరంగా జగనన్న జన్మదినం

- అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే శిల్పా, ఎమ్మెల్సీ ఇసాక్
- రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ, అన్నదానం

నంద్యాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నంద్యాల నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం సంబరంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే శిల్పా స్వగృహంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి సమక్షంలో నాయకులు, అభిమానులు భారీ కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నాలుగున్నరేళ్ల ఏళ్ల పాలనలోనే నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్ట్ పనుల్లో సైతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిన మన ముఖ్యమంత్రి పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బీసీలకు 56కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి చైర్మన్, డైరెక్టర్ పదవుల నియామకంలో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించి బీసీలు అభివృద్ధి వైపు పయనించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అలాగే పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నిసా, రాష్ట్ర డైరెక్టర్ చంద్రశేఖర్, సునిత అమృతరాజ్, అబ్దుల్‌కలాం, కల్లూరి రామలింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, నంద్యాల పట్టణ అధ్యక్షుడు జాకీర్‌హుసేన్, పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్నాశేషయ్య, సాంస్కృతిక జిల్లా విభాగం అధ్యక్షుడు టీవీ రమణ, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా కార్యదర్శి కారురవి కుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

లీగల్‌సెల్ ఆధ్వర్యంలో అన్నదానం..

జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ నంద్యాల పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సార్‌బీసీలోని పరివర్తన లైఫ్ సెంటర్‌లో చిన్నారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అన్నదానం చేశారు. నాయకులు ముక్కెర కృష్ణారెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, తులసీశ్వరరెడ్డి, పెద్దిశీను, తిమ్మారెడ్డి, అంబేడ్కర్, తిరుపతి, కృష్ణారెడ్డి, చిన్న సుదాంశమౌళి రెడ్డి పాల్గొన్నారు.

దోమతెరలు, పుస్తకాలు, దుప్పట్ల పంపిణీ..

రైతునగరం సమీపంలోని ప్రతిభా వృద్ధాశ్రమంలో కర్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు దోమతెరలు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి సీఎం జగన్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, కర్రా తేజవర్ధన్‌రెడ్డి, వృద్ధాశ్రమ నిర్వాహకుడు నారాయణ పాల్గొన్నారు. అలాగే గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్, వైఎస్సార్‌సీపీ నంద్యాల జోనల్ ఇన్‌చార్జి శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నంద్యాల పట్టణ అధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్‌బాషా ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలోని వృద్ధులకు 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం 29వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.హుసేన్‌బాషా, అబ్దుల్లా, కరీం, అఖిల్, రామాంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో..

వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం కడప, నంద్యాల ఇన్‌చార్జ్ సన్నల సాయిరాంరెడ్డి ఆధ్వర్యంలో గిరినాథ్ సెంటర్‌లో విద్యార్థి నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. నాయకులు సురేష్‌పాల్, శీను, దేవనగర్‌బాషా, జమాల్, గిరి, సంపత్, సాకేర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో..

నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామంలో ఎంపీపీ శెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. చాబోలు, పోలూరు, మునగాల, పులిమద్ది, పెద్దకొట్టాల, కానాల, మిటాన్నల, పుసులూరు, చాపిరేవుల, అయ్యాలూరు తదితర గ్రామాలలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న నంద్యాల సచివాలయ ఉద్యోగులు

గ్రామ/వార్డు సచివాలయాల దినోత్సవంగా జగనన్న జన్మదినం

నంద్యాల(సిటీ): ముఖ్యమంత్రి, గ్రామ/వార్డు సచివాలయాల రూపకర్త వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని గ్రామ/వార్డు సచివాలయాల దినోత్సవంగా జరుపుకుంటామని గ్రామ/వార్డు సచివాలయాల నంద్యాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రవికుమార్ తెలిపారు. గురువారం స్థానిక 40వ వార్డు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ జయవర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసుధాకర్, జనరల్ సెక్రటరీ మక్బుల్ హుసేన్, వైస్ ప్రెసిడెంట్ గోపినాథ్, సత్యనారాయణ, శ్రీను, మహిళా సెక్రటరీ జాస్మిన్ పాల్గొన్నారు.









ఆలమూరులో కేక్ తినిపిస్తున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్,హరినగరంలో సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు,విద్యార్థి విభాగం అధ్యక్షుడు సన్నల సాయిరాంరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సాంకేతిక విద్య ఎంతో అవసరం



కోటకందుకూరులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి



విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిల్పా రవి



తారు రోడ్డు శిలాఫలకాన్ని ప్రారంభించిన దృశ్యం

దొర్నిపాడు: భవిష్యత్‌లో విద్యే గొప్ప ఆస్తి అని భావించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్నారని ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎంసీ చైర్మన్ నర్సిరెడ్డి అధ్యక్షతన హెచ్‌ఎం శ్రీనివాసరావు విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలానికి 264 ట్యాబ్‌లు అవసరం కాగా తొలివిడతలో 170 వచ్చాయన్నారు. మిగతా వారికి త్వరలోనే వస్తాయన్నారు. సర్పంచ్ దేవమణి, జెడ్పీటీసీ శకుంతల, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, ఎంఈఓ రామచంద్రయ్య, సీఆర్‌పీ శివకుమార్, నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

శిరివెళ్ల: ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసినందని జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం అన్నారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 110 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ షేక్ మొయిద్దీన్, ఎంఈఓలు శంకర్‌నాయక్, నాగార్జునరెడ్డి, ఉప సర్పంచు ఇంతియాజ్, హెచ్‌ఎం విజయకుమార్, తల్లి దండ్రులు, టీచర్లు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలోని 5 మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో పొందుపరిచిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం ఎంఈవో శోభావివేకవతి అధ్యక్షతన కోటకందుకూరు ఏపీ మోడల్ స్కూల్‌లో గురువారం జరిగింది. ఇందుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఎంఈవో-2 బాలగంగాదర్, ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు

గోస్పాడు: ట్యాబులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆర్థర్ సైమాన్, వైస్ ఎంపీపీ జనార్దన్ రెడ్డి, రాజు అన్నారు. గురువారం స్థానిక మోడల్ స్కూల్‌లో ఎంఈఓ అబ్దుల్‌కరీం ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యాబుల పంపిణీ చేపట్టారు. ఎంపీడీఓ అనసూయ, ఎంఈఓ-2 సురేంద్ర పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : స్థానిక మోడల్‌స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న 88 మంది విద్యార్థులకు గురువారం ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ కసాని పుణ్యలక్ష్మీదేవి, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ మాట్లాడారు. ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

చాగలమర్రి: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్న 171 మంది విద్యార్థులకు గురువారం సర్పంచ్ తులసమ్మ, ఎంపీపీ వీరభద్రుడు, జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ బాబులాల్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు.హెచ్‌ఎం ఎం.కోటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేక్‌ను విద్యార్థులతో కట్ చేయించి పంచిపెట్టారు. ఎంఈఓ న్యామతుల్లా, నాయకులు రియల్టర్ చక్రం షబ్బీర్, వైస్ ఎంపీపీ ముల్లా రఫీ, పీఎంసీ చైర్మన్ కె.అబ్దుల్లా. ముల్లా ఖాదర్‌బాషా, ఎంపీటీసీలు ఎం.ఫయాజ్, బబ్లూ షోయబ్, షరీఫ్, బురాందీన్, గేట్ల మాబుసాబ్, ముల్లా.ఇబ్రహీం, పెయింటర్ రఫీ పాల్గొన్నారు.

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని క్రాంతినగర్ మోడల్ స్కూల్‌పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఫరహానా బేగ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డి, మిట్నాల సర్పంచ్ ఇప్పల రాజశేఖర్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

రుద్రవరం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ఏపీ జలవనరుల శాఖ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి, పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మెన్ గంధం రాఘవ రెడ్డితో కలిసి గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం రుద్రవరం నుంచి సీఎం రోడ్డు వరకు రూ.3.99 కోట్లతో వేసిన తారు రోడ్డును ప్రారంభించారు.



విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం



గోస్పాడులో ట్యాబులు అందజేస్తున్న దృశ్యం



ఉయ్యాలవాడలో..



చాగలమర్రిలో..



నంద్యాలలో ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని పొన్నాపురంలోని ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు.

టీడీపీ నాయకులకు అభివృద్ధి కనపడదా?



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే

నంద్యాల (సిటీ): పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి జరుగుతున్నా టీడీపీ నాయకుల కళ్లకు కనబడటం లేదా అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం సాయంత్రం పట్టణంలోని 37వ వార్డు నందమూరి నగర్‌లో కౌన్సిలర్ సంజీద, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ యూసఫ్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలు ఎంత వరకు ఉపయోగపడుతున్నాయి అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ప్రస్తావించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమాభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుసేన్, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు రమణ పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం



ఉయ్యాలవాడలో రైతులతో మాట్లాడుతున్న ఆర్‌డీఓ శ్రీనివాసులు

ఉయ్యాలవాడ : నంద్యాల - జమ్మలమడుగు నేషనల్ హైవే రోడ్డు విస్తీర్ణంలో భూములు, గృహాలు, స్థలాలు కోల్పోయే ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చేస్తామని నంద్యాల ఆర్‌డీఓ శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఆర్‌డీఓ అధ్యక్షతన అవార్డు విచారణలో భాగంగా రైతులతో సమీక్ష చేపట్టారు. 167-కె జాతీయ రహదారి విస్తరణలో భాగంగా డివిజన్ పరిధిలో గోస్పాడు, దొర్నిపాడు, కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ మండలాల పరిధిలోని 464 ఎకరాలు అవసరం కాగా, ఇందులో 2,630 మంది భూములు, స్థలాలు, ఇళ్లు తదితర ఆస్తులు కోల్పోతున్నారన్నారు. ఉయ్యాలవాడ మండలంలో బోడెమ్మనూరు, అల్లూరు, మాయలూరు, రూపనగుడి, నర్సిపల్లె, పుచ్చకాయలపల్లె గ్రామాల పరిధిలో 84 ఎకరాలు అవసరమన్నారు. ఈ మేరకు భూములకు సంబంధించి పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, 1బీ, ఈసీ, బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు వివరాలను అందజేయాలని కోరారు. రైతులు మాట్లాడుతూ మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇప్పించాలని అధికారులను అభ్యర్థించారు. రైతుల ఆస్తుల లావాదేవీలను పరిగణలోనికి తీసుకుని సగటు విలువను లెక్కించి నష్టపరిహారం అందేలా చేస్తామని ఆర్‌డీఓ భరోసానిచ్చారు. తహసీల్దార్ రవికుమార్, నేషనల్ అథారిటీ అధికారులు యూసుఫ్ నాయక్, రఫీ, కాశీరాం, శ్రీనివాసులు, డీటీర్ తులసీకృష్ణ పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

నంద్యాల(న్యూటౌన్): స్వయం సహాయక సంఘాల పొదుపు మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని డీఆర్‌డీఏ వైకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ వైబీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నంద్యాల క్లస్టర్ జేఎల్‌ఎంబీసీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు రుణాలు, జగనన్న తోడు రుణాలు, స్త్రీనిధి రుణాలు, బ్యాంకు సమస్యలపై మహిళలతో చర్చించారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్, కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ గంగాధర్, జిల్లా బ్యాంకు లింకేజీ కో ఆర్డినేటర్ ఎల్లయ్య పాల్గొన్నారు.

నేడు 'క్రిస్మస్ హైటీ'

నంద్యాల(అర్బన్): స్థానిక వైఎస్సార్ సెంటినరీ హాల్‌లో శుక్రవారం క్రిస్మస్ హైటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి సయ్యద సబిహా పర్వీన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ అధ్యక్షతన సాయంత్రం 6గంటలకు జరిగే కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, సంఘ కాపరులు, సంఘస్తులు, యవ్వనస్తులు పాల్గొనాలని కోరారు.